కోరుట్ల: చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

రాయికల్: అల్లీపూర్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల టౌన్: చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, తదితరులు

జగిత్యాల టౌన్: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

- వీరవనితకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘాల సభ్యులు

జగిత్యాల టౌన్/రూరల్/కలెక్టరేట్/సారంగాపూర్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/కథలాపూర్/మల్యాల/మారుతీనగర్/కోరుట్ల రూరల్/మేడిపల్లి/రాయికల్/ధర్మపురి/పెగడపల్లి/గొల్లపల్లి, సెప్టెంబర్ 26: జిల్లా వ్యాప్తంగా గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహాలతో పాటు చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రజక సంఘాల సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ రాంబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్లు సాయిబాబా, రాజ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ శాఖల జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ అశోక్‌కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, ఏవో శశికళ, డీఎస్పీ రవీంద్రకుమార్, డీసీఆర్‌బీ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరీఫ్ అలీఖాన్, ఆర్ఐ రామకృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, ప్రత్యేకాధికారి డాక్టర్ నరేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూమారెడ్డి, రజక సంఘం నాయకులు కొత్తకొండ లింగయ్య, గంగన్న, సురేశ్, భూమరాజు, లింగం, తదితరులు పాల్గొన్నారు. చల్‌గల్‌లో ఐలమ్మ విగ్రహానికి రజక యువత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు, మాజీ ఉపసర్పంచ్ నలువాల తిరుపతి, రజక యూత్ అధ్యక్షుడు బొల్లారపు భూమేశ్, ఉపాధ్యక్షుడు గంగన్న, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ వైస్ఎంపీపీ కొండ్ర రాంచందర్ రెడ్డి, మాజీ సర్పంచులు గుర్రాల రాజేందర్ రెడ్డి, ఎడమల జయ-లక్ష్మారెడ్డి, బొడ్డుపెల్లి రాజన్న, మోత్కూరి ప్రసాద్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎండీ ఇబ్రహీం, మాజీ ఉపసర్పంచ్ రాచకొండ రాజేశం, మాజీ వార్డు సభ్యులు మల్లేశం, బేర మహేశ్, రజక సంఘం మండలాధ్యక్షుడు మర్రిపెల్లి రమేశ్, సంఘ నాయకులు కందుకూరి తిరుపతి, ప్రవీణ్, రాజు, తిరుపతి, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్‌తో పాటు సిరికొండ, బొమ్మెన, చింతకుంట గ్రామాల్లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొమ్మెన గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం మండలాధ్యక్షుడు చిలుముల మహేశ్, రాజేందర్, ప్రసాద్, గంగాధర్, రాజం, రవి తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు రేగుంట, మొగిలిపేట గ్రామాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాలకు రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడంతో పాటు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో రజక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం బర్తిపూర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి మాజీ సర్పంచ్ సంగం సాగర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు నర్సయ్య, దేవన్న, రాందాస్, గణేశ్, చిన్నయ్య, రావులు, పెద్ద గంగారాం, ఓరుగంటి సాగర్, దిలీప్, శేఖర్, అజయ్, అశోక్, జగదీశ్, శ్రీనాథ్, మధు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం మాదాపూర్, ఐలాపూర్, తదితర గ్రామాల్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, నాయకులు లింబాద్రి, గణేశ్, మల్లారెడ్డి, కాశీరెడ్డి, రజక సంఘాల సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఐదు రజక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. పాతబస్టాండ్‌లోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ రజక సంఘాల అధ్యక్షులు వన్నెల శశి, కలికోట వేణు, పిప్పెర రాజ్‌కుమార్, వన్నెల సాయిలు, దొడ్డి పట్ల శ్రీనివాస్, పట్టణ రజక సంఘం సభ్యులు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్, అధ్యాపకులు శ్రీనివాస్, జగపతి, మహేశ్వరీ, నర్సయ్య, ప్రతిభ, మంజుల, స్వర్ణలత, జమున, జాకీర్, ఫాతిమా, విద్యార్థులు పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాతో పాటు రామన్నపేటలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్, రజక సంఘం నాయకులు రాజమల్లయ్య, లక్ష్మణ్, శైలేశ్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్పందన, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్‌రావు, రజక సంఘం అధ్యక్షుడు శ్రీను, గంగాధర్, రాజలింగం, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, తిరుపతి, సత్యం, సాయిరెడ్డి, గంగారాం, నాగరాజు, రాజం, ప్రశాంత్, జగదీశ్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు ఇటిక్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహాలకు రజక సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, రజక సంఘం నాయకులు రాజు, భూమయ్య, గంగాధర్, శ్రీను, రమేశ్, రాజం, మహేశ్, వెంకటేశ్, శ్రీనివాస్, సామల్ల వేణు, గంగారెడ్డి, ఆదిరెడ్డి, వేణు, లింబాద్రిగౌడ్, స్వామిరెడ్డి, లక్ష్మణ్, ముత్తన్న, శేఖర్, శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షుడు గంగరాజు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో మాజీ సర్పంచులు అంగడి ఆనంద్‌కుమార్, సుధవేని భూమేశ్‌గౌడ్, కాటిపెల్లి జగన్‌రెడ్డి, నాయకులు చెక్కపెల్లి రఘు, చేపూరి నాగరాజు, నర్సారెడ్డి, రాజు, శంకర్, రాకేశ్, వెంకటేశ్, మహేశ్, నర్సయ్య, గంగాధర్, సంజీవ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తెమ్మ, కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, అనంతుల విజయలక్ష్మి, అరుణ, నాయకులు దినేశ్, జక్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లిలోని నందీ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు కొత్తకొండ శ్రీనివాస్, మంద సత్తయ్య, ఒడ్నాల జితేందర్, రాజు, సంతోష్, శ్రీనివాస్, అంజయ్య, మల్లేశం, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు సత్యం, మాజీ ప్రజాప్రతినిధులు సత్యం, లింగారెడ్డి, రాజశేఖర్, తిరుపతి రెడ్డి, నాయకులు మహేశ్, రవీందర్, సత్యం, రామన్న, జలందర్, సతీశ్ రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

జగిత్యాల కలెక్టరేట్: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు, డీపీవో సిబ్బంది


జగిత్యాల టౌన్: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కలెక్టర్ సత్యప్రసాద్

ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాలలోని చింతకుంట చెరువు వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కమిషనర్ సమ్మయ్య, ఆర్డీవో మధుసూదన్, కౌన్సిలర్లు బాలె లత-శంకర్, పద్మ-పవన్, పంబాల రామ్‌కుమార్, నక్క జీవన్, రజక సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

కోరుట్ల, సెప్టెంబర్ 26: సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని కొనియాడారు. అలాగే, చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య, కమిషనర్ తిరుపతి, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఫహీం, అనిల్, సత్యం, శ్రీనివాస్, మధు, రాజం, నాగభూషణం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, రజక సంఘాల నాయకులు, తదితరులు

కోరుట్ల: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు లావణ్య, మున్సిపల్ అధికారులు, తదితరులు

ధర్మపురి: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

జిల్లా స్థాయి ఫుట్‌బాట్ ఎంపిక పోటీలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరాయ్ నాయక్, పేట అధ్యక్ష, కార్యదర్శులు విశ్వప్రసాద్, అశోక్, పీడీలు అజయ్, కృష్ణప్రసాద్, కోటేశ్వర్, సాగర్, వేను, భాస్కర్, దయాకర్, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన భగత్‌సింగ్ యువసేన సభ్యులు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26: జిల్లా కేంద్రంలోని మోచీ బజార్‌లో ఏర్పాటు చేయనున్న భగత్‌సింగ్ విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భగత్‌సింగ్ యువసేన యూత్ ఆహ్వానించారు. కార్యక్రమంలో చెట్‌పల్లి సుధాకర్, ప్రభాత్‌సింగ్ ఠాగూర్, భగత్‌సింగ్, యువసేన సభ్యులు భానుతేజరావు, భరత్, బోగ సాకేత్, సాయి, తేజ, అరవింద్, అఖిలేష్, మారుతి, ప్రశాంత్, వాసు, సాయి పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 26: జగిత్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను పోతారం పంచాయతీ పరిధిలోని గణేశ్‌పల్లి గ్రామస్తులు కలిశారు. గణేశ్‌పల్లిని కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 26: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జగిత్యాల (తారకరామ నగర్) లోని గాయత్రి విశ్వకర్మ వృద్ధాశ్రమం, గాంధీనగర్‌లోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమం, రాయికల్ మండలం ఇటిక్యాలలోని నివేదిత వృద్ధాశ్రమంలో గురువారం వయోవృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించారు. సీనియర్ సిటీజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్, సీనియర్ సహాయకులు చంద్రమోహన్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి కొండయ్య, సాధికారత సభ్యులు అశ్విని, లావణ్య, సూపర్‌వైజర్ లావణ్య పాల్గొన్నారు.

లక్ష్మీపూర్ శివారులో గుర్తు తెలియని మృత దేహం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 26: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ శివారులోని వేంకటేశ్వర స్వామి గుట్టపై గుర్తు తెలియని (30 నుంచి 35 సంవత్సరాలు) వ్యక్తి ఉరేసుకొని చనిపోయాడు. ఆచూకీ తెలిసిన వారు జగిత్యాల రూరల్ ఎస్ఐ సెల్ 87126 56822, రూరల్ సీఐ సెల్ నంబర్ 87126 56816కు తెలియజేయాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 26: రంగపేట గ్రామానికి చెందిన దర్ర బుచ్చమ్మ గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, మాజీ సర్పంచులు ఆనంద్, వెంకటేశ్, అరుణ్‌కుమార్, ప్యాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు, నాయకులు తిరుపతి, మల్లేశ్, రాజు, కొమురయ్య, రాయలింగు తదితరులున్నారు.

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలలని కోరారు.

యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

ధర్మపురి, సెప్టెంబర్ 26: యువత ఉన్నత ఉద్యోగాలు సాధించి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విన్నర్ పబ్లికేషన్స్ సలహాదారు ప్రసన్నహరికృష్ణ సూచించారు. పట్టణంలోని లైబ్రరీలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను గురువారం ఆయన కలిసి పోటీ పరీక్షలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కవిత పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి దాత హామీ

మల్యాల, సెప్టెంబర్ 26: కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ (కరీంనగర్) ఆధ్వర్యంలో రేకుల షెడ్డు నిర్మిస్తానని ఫౌండేషన్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్ గురువారం ఆలయ అధికారులకు హామీ పత్రం అందజేశారు. స్థల పరిశీలన చేసి సమాచారం ఇస్తామని శ్రీనివాస్‌కు ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం ఆలయంలో శ్రీనివాస్ పూజలు చేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు.

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలి

వెల్గటూరు, సెప్టెంబర్ 26: విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేశ్ సూచించారు. వెల్గటూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం వెల్గటూర్, ఎండపల్లి, గొల్లపల్లి మండలాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులతో నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో బోనగిరి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు చిప్పనందయ్య, సబ్జెక్టు రీసోర్స్ పర్సన్ రవీందర్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు, ఎస్ఐ మధ్య ఘర్షణ

మల్యాల, సెప్టెంబర్ 26: జగిత్యాల జిల్లా పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు మధ్య సోమవారం రాత్రి మల్యాల మండల కేంద్రంలో గొడవ జరుగగా, విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు ఎస్ఐ గతంలో మల్యాలలో పనిచేసి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లాడు. మద్యం మత్తులో మల్యాలలోని ఓ కానిస్టేబుల్ ఇంటికి సోమవారం రాత్రి వచ్చారు. రాత్రి సమయంలో ఎందుకు వచ్చారంటూ సదరు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు నిలదీయడంతో పాటూ వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో సదరు ఎస్ఐ, కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఈ విషయమై పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు స్పెషల్‌బ్రాంచ్ అధికారుల ద్వారా నివేదికను తెప్పించుకున్నట్లు తెలిసింది.

పంచాయతీ కార్యదర్శుల నిరసన

కొడిమ్యాల, సెప్టెంబర్ 26: నల్గొండ జిల్లాలో పంచాయితీ కార్యదర్శిని అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, సెప్టెంబర్ 26: పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు జోనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపారు. విద్యార్థులు సర్జిత్, లక్ష్మీశివప్రసాద్‌ను గురువారం పాఠశాల నిర్వాహకులు తమ్మనపల్లి సత్యనారాయణ, మనోజ్‌కుమార్, గంగాధర్, పీఈటీలు గౌతమి, అనసూర్య, నరహరి అభినందించారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

కోరుట్ల, సెప్టెంబర్ 26: పట్టణంలోని పలు కిరాణాషాపులు, ప్లాస్టిక్ దుకాణాల్లో మున్సిపల్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణదారులకు రూ. 6 వేల జరిమానా విధించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సిబ్బంది ఉన్నారు.

లక్ష్మీపూర్ చెరువులోకి హైడ్రా రావాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 26: లక్ష్మీపూర్ పెద్ద చెరువులోకి హైడ్రా రావాలి అంటూ గ్రీన్ క్లబ్ ఫౌండర్ ఎడమల మల్లారెడ్డి పోస్టర్ ఏర్పాటు చేశారు. పెద్ద చెరువు కబ్జాకు గురైందని, పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

లక్ష్మీపూర్ చెరువులోకి హైడ్రా రావాలి అని ఏర్పాటు చేసిన పోస్టర్

సీతారాం ఏచూరికి నివాళి

కోరుట్ల, సెప్టెంబర్ 26: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, జువ్వాడి కృష్ణారావు, తుల రాజేందర్, కొంతం రాజం, చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, సుతారి రాములు, ముక్రం, మౌలాన, శాంత, రాధ, వంశీకృష్ణ, తిరుపతి నాయక్, శంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

మేడిపల్లి, సెప్టెంబర్ 26: వల్లంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి, ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు కటుకం సురేందర్, కోటగిరి హరీశ్, గుండా శ్రీనివాస్‌ను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మధుసూదన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, మౌనిక, రజినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

మేడిపల్లి, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచారు. గురువారం పీఈటీలు నిరంజన్ కుమార్, సురేశ్‌తో పాటు క్రీడాకారులను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు అభినందించారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ శిబిరం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 26: జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం దేవ్ పాండే ఫౌండేషన్, కాకతీయ సాండ్ బాక్స్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ నైపుణ్య అంశాలపై శిక్షణ ఇచ్చారు. కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు పల్లెర్ల నరేశ్, ప్రిన్సిపాళ్లు కొక్కుల రాజేందర్, వెంకట రమేశ్, ప్లేస్‌మెంట్ అధికారి మల్లేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి, సెప్టెంబర్ 26: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పబ్బ రవీందర్, చిల్వకోడూర్‌కు చెందిన మెడపట్ల గంగయ్య, శ్రీరాముపల్లిలో తరాల బుచ్చిరాజవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అలాగే, రంగదామునిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు క్యాతం రవీందర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మాజీ సర్పంచులు ఎరవేణి రమేశ్, గంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జలంధర్, హన్మాండ్లు, సత్యం, మహిబూబ్, బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్